ఒడిదుడుకుల్లోనే ఖజానా

- అంచనాలను అందుకోని ఆర్థికం
- 11 నెలల్లో 5 శాతమే వృద్ధి
- కొత్త బడ్జెట్‌పై పాత గణాంకాల ప్రభావం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానా ఒడిదుడుకుల్లోనే కొనసాగుతోంది. 11 నెలల కాలంలో కేవలం ఐదు శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆదాయానికి సంబంధించిన అనేక రంగాల్లో అతి తక్కువ వృద్ధి మాత్రమే నమోదుకావడంతో ఆర్థికశాఖ అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. అత్యంత కీలకమైన మద్యం ఆదాయం అయితే గతేడాది కన్నా తక్కువగా నమోదుకావడం, భారీగా ఆశలు పెట్టుకున్న జిఎస్‌టి కేవలం మూడు శాతం వృద్ధినే చూపించడం గమనార్హం. ఈ గణాంకాలు వచ్చే ఆర్థిక సంవత్సరం కొత్త బడ్జెట్‌పై ప్రభావం చూపిస్తాయన్న ఆందోళన పెరుగుతోంది. తాజాగా ఆర్థికశాఖ వెల్లడించిన నివేదికల మేరకు జనవరి వరకు కేవలం ఐదు శాతం వృద్ధి నమోదైంది. ఈ 11 నెలల్లో రూ.83,501 కోట్ల వరకు ఆదాయం వివిధ రంగాల ద్వారా సమకూరింది. అయితే గతేడాది రూ.79,524 కోట్లు సమకూరింది. దీంతో పెద్దగా ఆదాయం వృద్ధిలో పెరుగుదల కనిపించలేదన్నది స్పష్టమైంది. డిసెంబరు కన్నా జనవరిలో 11 శాతం వృద్ధి కనిపించినప్పటికీ ఏప్రిల్ నుంచి జనవరి వరకు మాత్రం వృద్ధి తగ్గిపోయింది.

మద్యంతో ప్రభావం

సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నులశాఖ, మద్యం ఆదాయంపైనే ఎక్కువగా ఆధారపడుతుంటుంది. ఈసారి మద్యం ఆదాయం ఏడు శాతం తగ్గింది. గతేడాది జనవరి వరకు రూ.16,031 కోట్లు ఆదాయం సమకూరగా, ఈ ఏడాది కేవలం రూ.14,968 కోట్లు సమకూరింది. గత మూడు నెలల్లో నెలవారీ ఆదాయంలో వృద్ధి కనిపిస్తున్నప్పటికీ, మొత్తం 11 నెలల్లో చూస్తే భారీగా తగ్గుదల కనిపిస్తుంది. ఇందుకుగల కారణాలపై ఆ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. వాణిజ్య పన్నుల విభాగంలో కూడా ఆశించిన వృద్ధి కనిపించడం లేదు. గతేడాది జనవరి నాటి కన్నా ఈ ఏడాది జనవరి నాటికి కేవలం నాలుగు శాతమే వృద్ధి నమోదైంది. ఇందులో కూడా జిఎస్‌టి ఆదాయం కేవలం మూడు శాతమే వృద్ధిని సాధించింది. గతేడాది జిఎస్‌టి స్లాబులను ఐదు నుంచి రెండుగా మార్చిన తరువాత రాష్ట్రంపై ప్రభావం కనిపిస్తుండడం తెలిసిందే. నవంబర్‌లో మూడు శాతం మైనస్‌లో ఉన్న జిఎస్‌టి స్వల్పంగా మెరుగుపడినప్పటికీ ఆర్థికశాఖ అంచనా వేసిన స్థాయికి మాత్రం చేరుకోవడం లేదు.

జనవరి వరకు కొన్ని రంగాల్లో ఆదాయం వివరాలు (రూ.కోట్లలో)

రంగం	2024-25	2025-26	వృద్ధి (%)
మొత్తం ఆదాయం	79,524	83,501	5
వాణిజ్య పన్నులు	41,384	42,861	4
జిఎస్‌టి	26,790	27,659	3
మద్యం	16,031	14,968	-7
పెట్రోలియం	13,434	13,775	3
రిజిస్ట్రేషన్లు	7,182	9,102	27
గనులు	1,828	2,432	33

పెట్రో ఉత్పత్తులపైనా నిరాశాజనకమే

రాష్ట్ర ఖజానాకు మరో అతిపెద్ద పన్నుల ఆదాయం పెట్రో ఉత్పత్తుల నుంచే లభిస్తుంది. ఇది కూడా అతి తక్కువ పెరుగుదల నమోదు చేసింది. గతేడాది రూ.13,434 కోట్లు ఆదాయం సమకూరగా, ఈ ఏడాది కేవలం మూడు శాతం వృద్ధితో రూ.13,775 కోట్లు సమకూరింది. ఒక్క వృత్తి పన్ను, గతంలో రద్దు చేసిన చట్టాల ద్వారా రావాల్సిన ఆదాయం, రిజిస్ట్రేషన్లు, గనులశాఖల ద్వారా మాత్రం గతేడాది జనవరి కన్నా ఈ ఏడాది కొంతవరకు ఆదాయం పెరిగినట్లు తేలింది.

'మన మిత్ర'తో రైతులకు సేవలు

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మన మిత్ర వాట్సాప్ ఆధారిత గవర్నెస్ ప్లాట్‌ఫారంలో ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును అందుబాటులోకి తేవడంతో రైతులకు మరింత సులభమైన, వేగవంతమైన సేవలు అందుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు తమ ఫోన్‌లో 9552300009 నెంబరుకు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపి, ఉద్యానశాఖను ఎంపిక చేసుకోవడంతో ఈ సేవలను తేలికగా పొందవచ్చని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపి మైక్రో ఇరిగేషన్ సేవల్లో భాగంగా ఉద్యాన శాఖను ఎంపిక చేసుకున్న అనంతరం సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు, నాన్ సబ్సిడీ చెల్లింపులు వంటి కీలక సేవలను ఇంటి నుంచే పొందవచ్చని పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్, సోలార్ పంపులు వంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు ఇంటి నుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ డిజిటల్ సేవల వల్ల రైతులు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మన మిత్ర ప్లాట్‌ఫారం వినియోగం రైతుల్లో మరింత విస్తరించేలా విస్తృత

ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌ను నిరసిస్తున్న కె.ప్రభాకర్ రెడ్డి తదితరులు

ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ సిగ్గుచేటు

- ట్రంప్‌నకు లొంగిపోయిన బిజెపి ప్రభుత్వం : కె.ప్రభాకర్ రెడ్డి
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి- గోస్పాడు (నంద్యాల జిల్లా)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా అధ్యక్షులు ట్రంప్‌నకు లొంగిపోయి ఏకపక్షంగా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవడం సిగ్గుచేటని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం నంద్యాల జిల్లా గోస్పాడు మండల కేంద్రంలో ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మరోసారి మోసగించిందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల అమలు గురించి మాట్లాడడమే లేదన్నారు. ఎరువులపై సబ్సిడీ తగ్గించి ధర పెంచుతున్నారని వివరించారు. గత సంవత్సరం యూరియా కొరత ఎంత వేధించిందో రైతులంతా గమనించారన్నారు. విత్తన చట్టం, విద్యుత్ చట్టంలో మోడీ ప్రభుత్వం చేస్తోన్న మార్పుల వల్ల రైతులు ఎంతో నష్టపోతారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా గ్రామగ్రామాన నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ప్రజలు స్వచ్ఛందంగా నిరసన తెలియజేయాలని కోరారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న కార్మిక వర్గం నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో రైతులు, కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మార్కు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి

- ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి- కర్నూలు, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా

రెండేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా బకాయి ఉన్న రూ.ఏడు వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకు పోవటం వల్ల యాజమాన్యాలు విద్యార్థులను బయటకు గెంటివేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఫీజు రీయింబర్సమెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్న పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో నిరాహార దీక్ష నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్ దీక్షాదారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థులు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ దాసిరాజుకు విద్యార్థులు, పెనుగొండలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం అందజేశారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాకు నాయకులు వినతి పత్రం అందజేశారు. కర్నూలు జిల్లా నంద్యాల పటణంలో నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో నిరాహార దీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఎపిఎంసికి 13 మంది సభ్యుల ఎన్నిక

- ఫలితాలు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి వైద్య మండలి (ఎపిఎంసి)కి నిర్వహించిన ఎన్నికల్లో 13 మంది సభ్యులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఎన్నికల ఫలితాలను వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ సమక్షంలో తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఆయన మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా చక్రధర్‌బాబు మాట్లాడుతూ.. మొత్తం 56,156 మంది ఓటర్లకు గానూ 30,773 మంది (55 శాతం) వైద్యులు 'ఈ ఓటింగ్' విధానంలో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 13 మంది సభ్యుల స్థానాలకు 84 మంది వైద్యులు పోటీ పడినట్లు చెప్పారు. ఒక్కొక్కరూ 13 ఓట్లు వేసేందుకు అవకాశం ఉండగా, మొత్తమ్మీద 3,15,745 ఓట్లు పోలయ్యాయని, క్యుములేటివ్‌గా ఎవరికైతే అధికశాతం ఓట్లు వచ్చాయో వారు సభ్యులుగా ఎన్నికయ్యారని వెల్లడించారు. ఎన్నికైన 13 మంది సభ్యులతోపాటు ప్రభుత్వం నామినేటెడ్ విధానంలో మరికొందరు సభ్యులను నియమిస్తుందన్నారు. మొత్తం 25 మంది సభ్యులతో ఎపిఎంసి సేవలందిస్తుందని తెలిపారు. 10,293 ఓట్లతో కోల అలేఖ్య ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, 10,189 ఓట్లతో బొల్ల మైనిక, 10,123 ఓట్లతో మనీష్ మండల తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 9,857 ఓట్లతో మంతిని వినోద్ కుమార్, 9,174 ఓట్లతో అరవ వెంకట సుబ్బారెడ్డి, 8,884 ఓట్లతో ఒ శివమైర్య గుప్త, 8,819 ఓట్లతో ఇసుకపల్లి వాణి, 8,632 ఓట్లతో ఎం వెంకట రమణ, 8,494 ఓట్లతో మెట్ల జయచంద్రారెడ్డి, 7,820 ఓట్లతో బొలెం తేజీ నవీన్, 7,705 ఓట్లతో గార్లపాటి నందకిషోర్, 7,705 ఓట్లతో శ్రీహరి కరువ, 7,553 ఓట్లతో తుమ్మల కార్తీక్ విజయం సాధించినట్లు తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి ప్రచారం తప్ప పనిలేదు

- ఎక్స్ వేదికగా వైసిపి అధ్యక్షులు జగన్ ప్రకటన
- పన్నుల ఆదాయంలో రాష్ట్రం 22వ స్థానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రచారంలో తప్ప పనిలో కనిపించడం లేదని, పన్నుల ఆదాయంలో రాష్ట్రం 22వ స్థానంలో ఉందని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఎక్స్ వేదికగా మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, దీనికి ప్రభుత్వ ఆదాయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం మాత్రం కల్పిత జిఎస్‌డిపి గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టి వేగంగా అభివృద్ధి చెందుతున్నామని భావన కలిగిస్తోందన్నారు. 2024-25 రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతం ఉందని, జాతీయ వృద్ధిరేటు 9.8 శాతమేనని తెలిపారు. 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతంగా ఉందని, జాతీయ వృద్ధి 8.0 శాతంగా ఉందని ప్రభుత్వం ప్రకటించిందని, వృద్ధిరేటులో మూడోస్థానంలో ఉన్నట్లు చూపిస్తున్నారని తెలిపారు. ఇవి ముఖ్యమంత్రి కార్యాలయంలో తయారుచేసిన గణాంకాలని, స్వతంత్ర సంస్థలు తయారు చేసినవి కావని పేర్కొన్నారు. ఈ గణాంకాలు నిజమైతే ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదేస్థాయి వృద్ధి కనిపించాలని, కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి తొమ్మిది నెలల సిఎజి గణాంకాలు చూస్తే వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆశ్చర్యకరంగా రెండేళ్లకాలంలో ప్రస్తుతం పన్ను ఆదాయాలు 1.97 శాతమే ఉన్నాయని వివరించారు. 11.09 శాతం జిఎస్‌డిపి వృద్ధి చూపిస్తున్న రాష్ట్రం పన్ను ఆదాయాల్లో 1.97 శాతం చూపించడం ఆర్థిక నిపుణులకే ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి తొమ్మిది నెలలకు సంబంధించి 23 రాష్ట్రాల పన్నుల ఆదాయాలను సిఎజి అప్‌లోడ్ చేసిందని, పన్నుల వృద్ధిపరంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 22వ స్థానంలో ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ స్థూల పన్నుల ఆదాయం 9.64 శాతం పెరిగితే రాష్ట్రంలో 1.97 శాతమే పెరిగిందని వివరించారు. ఇలాంటి తప్పుడు లెక్కలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పులు, అవినీతి, రాజకీయ కక్షసాధింపు చర్యలు, తప్పుడు ప్రచారం వంటి విషయాల్లో మొదటిస్థానం సాధించిందని విమర్శించారు.

IKF Home Finance

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3,10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్ తెలంగాణ - 500081

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే విక్రయం)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ అసెట్స్ విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన కాలమ్ (ఎ)లో చూచించబడినవి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా కాలమ్ (డి)లో వివరించిన విధంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఉన్నవి ఉన్నట్లుగా", మరియు "ఏది ఉంటె అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.: రుణగ్రహీత/తనఖాదారు(లు)/చట్టపరమైన వారసులు, చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియకపోయినా), కార్యనిర్వాహకు(లు), నిర్వాహకు(లు), సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటికీ నుండి) వారికి నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) కింద కాలమ్ (ఎ) లో సూచించబడిన కేస్ కావచ్చు. ఈ-వేలం వివరణాత్మక నియమాలు మరియు షరతుల కోసం ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ అనగా... https://ikfhomefinance.com and: https://bankauctions.in లింక్‌ను దయచేసి చూడండి.

క్ర. సం.	[A] లోన్ ఖాతా నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) పేరు	[B] రికవరీ చేయవలసిన బకాయిలు (సెక్యూర్డ్ డెబ్ట్)	[C] స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ వివరణ	[D] స్వాధీనత విధానం	[E & F] రిజర్వు ధర (రూ.లో) / బయానా మొత్తం (రూ.లో)	[G] వేలం తేది మరియు సమయం
1.	లోన్ అకౌంట్ నం.(లు): **LNVIZ00323-240010389** 1. శ్రీ/శ్రీమతి. భర్నికాన ప్రసాద్ 2. శ్రీ/శ్రీమతి. గీతా భర్నికానా క్ర.సం 1 మరియు 2 యొక్క చిరునామా: డోర్ నం. 3-26, 1 ఎస్-1, 2వ అంతస్తు, కెసి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నం. ఎస్3, శారదా నగర్, సాయిబాబా గుడి పక్కన, అనకాపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా. ఇక్కడ కూడా: తుమ్మపాలశివారు కొత్తూరు గ్రామం మరియు గ్రామపంచాయితీ, డోర్ నం. 1- 163, ఎస్ నం. 593/ 2, శారదా నగర్ 15వ వీధి - 531055.	రూ. 44,69,866.34/- (నలభై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయిలు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే) 02.02.2026 నాటికి చెల్లించాల్సి ఉంటుంది.	తుమ్మపల్ల శివారు కోటవూరు గ్రామం మరియు పంచాయితీ, అనకాపల్లి మండలం, ఎస్ఆర్ఒ మరియు జిల్లా లో ఉన్న సర్వే నెం.593/2లో 211 చ.గ.ల విస్తీర్ణంలో 1150 చ.అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లింత్ ఏరియాతో డోర్. నెం. 1-163 బేరింగ్ ఉన్న ఆర్‌సిసి భవనం, సరిహద్దు: ఉత్తరం: పి.గాంధీ యొక్క ఇల్లు, దక్షిణం: ఈ ఆస్తిలోని సైట్ యొక్క భాగం మరియు ఇతరుల ఆర్‌సిసి ఇంట్లో భాగం, తూర్పు: వై. సత్యనారాయణ ఆస్తి మరియు ఇతరులు, పడమర: పంచాయితీ రోడ్డు.	భౌతికం	రూ. 43,00,000/- (నలభై మూడు లక్షల రూపాయిలు మాత్రమే) / రూ. 4,30,000/- (నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)	13.03.2026 02.00 మధ్యాహ్నం నుండి నుండి 04.00 గంటల వరకు. (టెండర్ డాక్యుమెంట్ పరంగా ఒక్కొక్కటి 5 నిమిషాల ఆటోమేటెడ్ పొడిగింపులతో)
	తనిఖీ తేది : 11.03.2026, ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. మధ్య		కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-			
	బిడ్/ఇఎమ్‌డి/ పాల్గొనేందుకు అభ్యర్థన లేఖ సమర్పించడానికి చివరి తేది : 12.03.2026, సా.05.00 గంటల వరకు.					

చెల్లింపు మరియు/లేదా దానిపై రియలైజేషన్ తేది వరకు లోన్ ఒప్పందం షరతులలో వర్తించే తదుపరి వడ్డీతో కలిపి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం లేదా బిడ్ పత్రాన్ని పొందడం కోసం మరియు ఏదైనా ఇతర ప్రశ్నల కోసం దయచేసి ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అఫిషియల్ : శ్రీ మల్యాల రవికిరణ్ తన మొబైల్ నెం.7794858855లో ఇ మెయిల్ ఐడి : ravikiranadv@ikfhomefinance.com/శ్రీ బాలాజీ ఠాకూర్ తన మొబైల్ నంబర్ 9173968996లో సంప్రదించండి. ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి జ్ఞానం మరియు సమాచారం ప్రకారం పైన పేర్కొన్న స్థిరాస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించిన భారాలు లేవు.

తేది: 09.02.2026
ప్రదేశం: అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి,
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున.

GRIHUM HOUSING FINANCE Apna Ghar, Apni Pehchan.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)

రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, బి బిల్డింగ్, గంగా ట్రూనో, లోహెగావ్, పూణే, మహారాష్ట్ర 411014. బ్రాంచ్ ఆఫీస్ యూనిట్: యూనిట్ 1వ అంతస్తు, 48-6-23, శ్రీరామ్ సాయి గాయత్రి కాంప్లెక్స్, శ్రీనగర్ కాలనీ, రామ టాకీస్ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016

ఇ-వేలం-అమ్మకపు ప్రకటన (సర్ఫేసి చట్టం క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి అమ్మకం)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 తో చదవబడిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 ("చట్టం") కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 తో చదవబడిన "చట్టం". ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)/గ్యారంటర్(లు)కి నోటీసు ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరాస్తులు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై చట్టం ప్రకారం "సెక్యూర్డ్ క్రెడిటర్" అని పిలుస్తారు)కి తనఖా పెట్టబడ్డాయి, వీటిని సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్‌లోని రూల్స్ 8 మరియు 9 తో చదవబడిన అధికారాలను వినియోగించుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "ఏది ఉందో" ప్రాతిపదికన 27-02-2026న ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో అందించిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా మేము పబ్లిక్‌ను నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి జిహెచ్‌ఎఫ్‌ఎల్/సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి అంటే www.grihumhousing.com.

క్ర. సం.	ప్రతిపాదన నెం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎమ్‌డి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎమ్‌డి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది & సమయం (జె)	తెలిసిన భారాలు/ ఏవైనా కోర్టు కేసులు (కె)
1	Loan No. HL00054100000005045207 1. మునూరు అప్పారావు (రుణగ్రహీత) 2. మునూరు హేమలత (సహ-రుణగ్రహీత)	నోటీసు తేదీ: 09-10-2025 మొత్తం బకాయిలు: 09-10-2025 నాటికి రూ.11,22,679/- (రూపాయిలు పదకొండు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) రియలైజేషన్ వరకు @ 12.35% వడ్డీతోసహా.	భౌతికంగా	32 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని స్థలం యొక్క అన్ని భాగాలు మరియు పార్సిల్‌లు మొత్తం 1216 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని వాటా ఎసిలో భాగం 0.40 సెంట్లు లేక 1936 చదరపు గజాలు ఫ్లాట్ నెం.జిఎఫ్-11తో కలిపి 855 చదరపు అడుగుల విస్తీర్ణంలో (సాధారణ ప్రాంతాలు మరియు బాల్కనీలతో సహా) "శ్రీ సాయి గణేష్ టవర్స్" (గ్రౌండ్ ఫ్లోర్‌లో అసిస్టెంట్ నెం.100007/71501 కవర్ చేయబడింది, ఇది జివిఎంసి పరిమితుల్లో, పరవాడ మండలం, దేశపత్రునిపాలెం రెవెన్యూ గ్రామం యొక్క ఎస్.నెం.126/1 ద్వారా కవర్ చేయబడింది. జిల్లా సరిహద్దులు	రూ.10,17,451/- (రూపాయలు పది లక్షల పదిహేడు వేల నాలుగు వందల యాభై ఒక్కటి మాత్రమే)	రూ. 1,01,745.10/- (రూపాయలు ఒక లక్ష ఒకవేయి ఏడువందల నలభై ఐదు రూపాయల పది పైసలు మాత్రమే)	26/02/ 2026 సా॥ 5 గంటల ముందు	10,000/-	23/02/ 2026 (ఉ॥11 - సా॥4 వరకు)	27/02/ 2026 (ఉ॥11 - సా॥2 వరకు)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటర్ బ్రాంచ్ మరియు వేలం ఆస్తులను సందర్శించి, స్వయంగా విచారణ జరిపి అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారించుకుని, బిడ్‌లను సమర్పించే ముందు దానికి సంబంధించిన అన్ని అంశాలలో తనను తాను సంతృప్తి పరచుకోవాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలను విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లు పోర్టల్‌లో తమను తాము నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందాలి, ఇది ఇ-బిడ్డింగ్ కోసం తప్పనిసరి, వేలం సేవా ప్రదాత నుండి) సి1 ఇండియా PVT LTD. చిరునామా - ప్లాట్ నం-68 3వ అంతస్తు గుర్గావ్ హర్యానా-122003. హెల్ప్‌లైన్ నంబర్- 7291981124,25,26 మద్దతు ఇమెయిల్ ఐడి - Support@bankeauctions.com. కాంటాక్ట్ పర్సన్ - ధరణి పి, ఈ-మెయిల్ ఐడి: dharani.p@c1india.com, కాంటాక్ట్ నెం.9948182222.. కాబోయే బిడ్డర్లు ఈ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను వారి నుండి మాత్రమే పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్డర్ ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) మొత్తాన్ని NEFT/RTGS/DD ద్వారా ఖాతా పేరు - గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇ- వేలం ప్రక్రియ ఖాతా, ఖాతా నెం.- 091551000028, IFSC కోడ్ లో సమర్పించాలి.- ICIC0000915, బ్రాంచ్ చిరునామా - ICICI బ్యాంక్ లిమిటెడ్, పంచశీల్ టెక్ పార్క్, గణపతి చౌక్ దగ్గర, 43/44 విమన్ నగర్ - 411014 కాలమ్ నెం.(జి)లో పేర్కొన్న తేదీకి ముందు ఏదైనా జాతీయీకరించబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో డ్రా చేయబడి, https://www.bankeauctions.comలో వారి పేరును నమోదు చేసుకోండి మరియు ఉచితంగా వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందండి మరియు సేవా ప్రదాత నుండి ఇ-వేలంపై శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో వారి రిజిస్ట్రేషన్ తర్వాత, ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్డర్ కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేయాలి, ఇమెయిల్ చేయాలి మరియు స్వీయ-ధృవీకరించబడిన హార్డ్ కాపీని చిరునామాకు పంపాలి: **చిరునామా: 1వ అంతస్తు, 48-6-23, శ్రీరామ్ సాయి గాయత్రి కాంప్లెక్స్, శ్రీనగర్ కాలనీ, రామా టాకీస్ రోడ్ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016 మొబైల్ నంబర్. మొబైల్ నంబర్. +91 8281138143 ఈ-మెయిల్ ఐడి** p.adith@grihumhousing.com. **నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఈ-వేలంలో పాల్గొనడానికి** https://www.bankeauctions.com & www.grihumhousing.com ని సందర్శించండి. ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్-2002లోని రూల్ 8(6)/ 9(1) ప్రకారం రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తనఖాదారు (లు) / గ్యారెంటర్ (లు) కు 30 రోజులు/ 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

ఏదైనా సందర్భంలో స్థానిక భాషా ప్రచురణ మరియు ఆంగ్ల వార్తాపత్రిక ప్రచురణ యొక్క విషయాల మధ్య ఏదైనా తేడా ఉంటే, బిజినెస్ స్టాండర్డ్‌లో ప్రచురించబడిన ఆంగ్ల వార్తాపత్రిక భాష యొక్క కంటెంట్ చెల్లుతుంది.

తేది : 11-02-2026, స్థలం: వైజాగ్ సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

homefirst We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం- IV-ఎ [నియమం 8 (6) కు నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖ/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతంకదారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించదును.

క్ర. సం.	రుణగ్రహీత(లు) మరియు రుణగ్రహీత(లు పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ఇఎమ్‌డి మొత్తం	వేలం తేది మరియు సమయము	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ సమర్పణ చివరి తేది మరియు సమయము	అధీకృత అధికారుల సంఖ్య
1	యండవ పవన్ కుమార్, చింతాడ మేరీ	ఎస్.నం.210/2, ఉడా ఆమోదించిన లే అవుట్, కామధేను నగర్ (ఫేజ్-1), లే అవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 249, ఉడా ద్వారా ఇచ్చిన ఎల్.పి.నం.36/2004, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, లెంకెలపాలెం ఉమ్మడి ఎస్ఆర్ఓ, లెంకెలపాలెం గ్రామం, పరవాడ మండలం, విశాఖపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, 531019. హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.242, దక్షిణం : 40 అ.లు. వెడల్పు రోడ్డు, తూర్పు : ప్లాట్ నం.248, పడమర : ప్లాట్ నం.250.	03-Nov-25	21,69,102	06-Jan-26	24,12,000	2,41,200	13-03-2026 (11am-2pm)	11-03-2026 (upto 5pm)	7989591114

నియమాలు మరియు షరతులు:

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరములకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఖాతా నం: ఇఎమ్‌డి/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ IFSC కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-(ఆక్షన్ టైగర్) హెల్ప్ లైన్ నం: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297, e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎమ్ఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net)) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. ఆధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.

గమనిక: సర్ఫేసీ చట్టం, 2002 ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు తాజా వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో సహా చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగిలిన బకాయిలు, ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో సహా తిరిగి పొందబడతాయి.

తేది : 11.02.2026
ప్రదేశం : విశాఖపట్నం

సం: అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్